క్లుప్తంగా

నేడు వలంటీర్లకు సత్కారం

మారేడుమిల్లి: స్థానిక గ్రామ సచివాలయంలో ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

నేడు మెగా వైద్య శిబిరం

ఎటపాక: మండలంలోని గన్నవరం పంచాయతీ, కాపుగొంపల్లి కాలనీలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. భద్రాచలంలోని ఉదయ్ హాస్పిటల్‌కు చెందిన జనరల్ ఎమర్జెన్సీ అండ్ ఐసీయూ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ రోగులను పరీక్షించి చికిత్స అందజేస్తారని తెలిపారు. ఈ శిబిరంలో సుగర్, బీపీ, గుండె సంభందిత సమస్యలకు చికిత్స లభిస్తుందని, అనంతరం రోగులకు ఉచితంగా మందులు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతవాసులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఘనంగా జాతర

దుంబ్రిగుడ: మండలంలోని తూటంగి పంచాయతీ గేదలబంద గ్రామంలో త్రీమూర్తుల వారి దేవస్థానంలో శనివారం జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి కూడా భక్తులు అందరు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒడియా నాటికలు, గిరిజన సంప్రదాయ థింసా నృత్యాలు ఆకట్టుకున్నాయి.

28న మెగా వాలీబాల్ టోర్నీ

ముంచంగిపుట్టు: మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ కేంద్రంలో ఈ నెల 28న జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ రవీంద్ర తెలిపారు. టోర్నీలో పాల్గొనే ప్రతి జట్టుకు వాలీబాల్ కిట్ అందిస్తామని, భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మారుమూల గిరిజన యువత ప్రతిభను వెలికితీతలో భాగంగా పోలీసుశాఖ క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. టోర్నీలో విజేతకు 12వేలు నగదు,ట్రోఫీ,ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 8వేల నగదు, ట్రోఫీ, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు నగదు, ట్రోఫీను అందించినున్నట్టు ఆయన తెలిపారు.

అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివకుమార్

మోతుగూడెం: వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ పరిధిలోని మంగంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో డొంకరాయి ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో పంట పొలాల్లో గానీ అడవుల్లో గానీ విద్యుత్ తీగలను పెట్టి అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చేయవద్దని, ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

ఎంపీడీవోకు ఫిర్యాదు

ముంచంగిపుట్టు: మండలంలోని జర్జుల సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని పెద్దతమ్మిగుల గ్రామానికి చెందిన కిల్లో భీమె శనివారం రాతపూర్వకంగా ఎంపీడీవో కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్ విధులకు వచ్చి అటెండెన్స్ వేసుకొని వారి సోంత పనులకు వెళ్లిపోతున్నారని, దీంతో పనులు పూర్తి కావడం లేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన ఎంపీడీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు గ్రామస్తులతో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రామ వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు
- గ్రామాల్లో వలంటీర్లకు ఘన సన్మానం

రాజవొమ్మంగి: ఇటు పేద ప్రజలు– అటు సంక్షేమ ప్రభుత్వం, మధ్యలో వలంటీర్లు తప్ప ఎవరూ లేరని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ అన్నారు. ఎటువంటి లంచాలు, అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు నేరుగా అందుతున్నాయంటే అది వలంటీర్ల నిస్వార్థ సేవ వల్లనే అన్నారు. మండలంలోని జడ్డంగి సచివాలయం వద్ద వలంటీర్లకు వందనం సన్మాన సభకు వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకం పొందాలంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినా పథకం అందుతుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని, పేదల అవస్థలు దయనీయంగా ఉండేదని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పేదల చెంతకు సేవలందుతున్నాయన్నారు. ఒకటో తేదీన లబ్ధిదారుల తలుపుతట్టి పింఛన్ సొమ్మును గ్రామ వలంటీర్లు అందజేయడం చరిత్రాత్మకమన్నారు. అవ్వా, తాతల, ప్రజలు గ్రామ వలంటీర్లకు దీవెనలు అందిస్తున్నారన్నారు. గ్రామ వలంటీర్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, సంకల్పానికి అనుగుణంగా వలంటీర్లు మరింతగా ప్రజా సేవలందించాలని కోరారు. సేవా వజ్రను జమతి రాజుబాబు(అమీనాబాద్), జుర్రా బంగారాజు(చికిలింత) పొందగా, సేవా రత్నా పొందిన వరిలో లోసుల రాజశేఖర్ (వాతంటి సచివాలయం) కోటం క్రాంతికుమార్ దొర (చెరకుంపాలెం) మాడెం అనిల్‌కుమార్ (అమీనాబాద్) ఈక రామలక్ష్మి (రాజవొమ్మంగి–2) నైని శ్రీనుబాబు (తంటికొండ) ఉన్నారు. మిగిలిన 260 మంది వలంటీర్లు సేవ మిత్ర అవార్డులు పొందారు. ఆయా వలంటీర్లను ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు,సొసైటీ చైర్‌పర్సన్ శింగిరెడ్డి రామకృష్ణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్‌లు సవిరెల చంద్రుడు, చీడి శివ, తొంటా ఆదిరాజు, మిరియాల గణలక్ష్మి, ఆగూరి శుభలక్ష్మి, భీంరెడ్డి శుభలక్ష్మి, కించు ఆదిలక్ష్మి, మిరియాల సత్యవతి, సత్యనారాయణ, కూండ్రు కాంతం, దాసరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కానెం అచ్చియమ్మ, కనిగిరి గంగదుర్గ, చుండ్రు లోవలక్ష్మి, నాయకులు రాజుబాబు, అర్జున్, రవి, జాన్‌బాబు, వెంకటరమణ, మూర్తి, అంజి, వీరబాబు, దుర్గాప్రసాద్, ఎంపీడీవో ఎల్. యాదగిరీశ్వర్రావు, తహసీల్దార్ డి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్ జుర్రా బంగార్రాజుకు సేవా వజ్ర అవార్డు అందజేసి, సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లు

అడ్డతీగల: మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా వలంటీర్లు సేవలు విస్తృతంగా అందిస్తున్నారన్నారు. కరోనా కాలంలోనూ ప్రజలకు ఆరోగ్య,వైద్య సేవలు అందించడంలో వారు ఎంతో గొప్పగా వ్యవహరించారన్నారు. సేవారత్న అవార్డులు వచ్చిన ఐదుగురు వలటీర్లతో పాటు సేవామిత్ర అవార్డుకి ఎంపికైన 290 మందిని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, వైస్‌ఎంపీపీ కరణం వీర వెంకట సత్యనారాయణ, అడ్డతీగల సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ తోట రాజేశ్వరరావు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ల సేవలు అద్భుతం

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో శనివారం జరిగిన వలంటీర్ల వందనం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు సక్రమంగా అందించడంలో గ్రామ వలంటీర్లు విశేష కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆదర్శనీయమన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చిన ఘనత గ్రామ వలంటీర్లదేనని వారు అభినందించారు.

రానున్న రోజుల్లో గ్రామ వలంటీర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మరింత మేలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా వింజెల గంగయ్య(దాలిపాడు), దాగెరి పండురెడ్డి(కె. యర్రగొండ), జర్త శివశంకరరెడ్డి(పాతకోట), దాగేరి బేబిసరోజిని(యార్లగడ్డ), కేలీల సత్యవతి(వై.రామవరం)లకు సేవా రత్న, 164 మందికి సేవా మిత్ర అవార్డులు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు, మండలపార్టీ కన్వీనర్ మామిడి అప్పారావు, మాజీ ఎంపీటీసీ గుడ్ల హేమామణి, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, నాయకులు త్రిమూర్తులు, నూకరాజు, భారతిబాబు, తిరుపతిరెడ్డి, రమేష్, ఈవోపీఆర్డీ శివకుమార్ పాల్గొన్నారు.



అడ్డతీగలలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



చవిటిదిబ్బలులో వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులు, యువత

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



పెదబిడ్డలోని గిరిజనులతో మాట్లాడుతున్న అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం

అనంతగిరి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారని అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని పెదబిడ్డ, మేడపర్తి గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యత కల్పించి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోందన్నారు. భవిష్యత్తులో జగనన్న ప్రభుత్వం గిరిజనులకు మరింత అభ్యున్నతి కల్పించడంతో పాటు ఏజెన్సీని మరింత అభివృద్ధి చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. సర్పంచ్ పెంటమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం, కిల్లో నోభో, రామచందర్, గరం పూర్ణ, శత్రుఘ్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా గ్రామ సచివాలయం



సుజనకోట గ్రామ సచివాలయం

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభానికి సిద్ధమైంది. గత కొంత కాలంగా పంచాయతీ కార్యాలయంలో సచివాలయం నిర్వహణ జరుగుతూ వచ్చింది. ఉపాధి హామీ పథకం నిధులు రూ.43 లక్షలతో సచివాలయ భవనం అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుంది. త్వరలో ఎంపీ మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, , జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మిల చేతుల మీదుగా భవనం ప్రారంభం కానుంది. సచివాలయం భవనం పూర్తయి, అందుబాటులోకి వస్తుండడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూసార పరిరక్షణపై అవగాహన



పి.యర్రగొండ ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వై.రామవరం: మండలంలోని పి యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూలులో శనివారం ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అధికారులు సాయల్ హెల్త్ ప్రోగ్రాంపై (భూసార పరిరక్షణపై) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏకలవ్య పాఠశాలతో పాటు, మండలంలోని యార్లగడ్డ బాలికల ఆశ్రమ పాఠశాల, చవిటిదిబ్బలు కస్తూర్బా బాలికల విద్యాలయం, దాలిపాడు బాలికల ఆశ్రమ పాఠశాలలోను ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ సేంద్రియ సుస్థిర వ్యవసాయం చేసే విధానం, దాని వలన ప్రయోజనాలు, సేంద్రియ ఎరువుల వాడకం, మట్టి నమూనాలు సేకరించడం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మట్టి నమూనాలు సేకరణపై విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయించారు. ఆత్మ పీడీ జ్యోతిర్మయి, ఏడిఏ కె.సావిత్రి, ఏఓ వి.ఉషారాణి, రంపచోడవరం ఏఓ సత్యవతి, వీఏఏలు, ఏకలవ్య ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలపై ఆందోళన వద్దు



అవగాహన కల్పిస్తున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర్యారావు

జి.మాడుగుల: ఇంటర్ పరీక్షల్లో ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాటిబోయి సూర్యారావు తెలిపారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్, కళాశాల, గురుకులం కళాశాల, కెజీబీవీలను శనివారం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 1 నుంచి ఇంటర్మీయెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు విద్యార్థులకు జరిగే పబ్లిక్ పరీక్షలు గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో ఆందోళన చెందకుండా ఇష్టంతో కష్టపడి చదివి పరీక్షలు రాసి మంచి గ్రేడ్ మార్కులు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుడు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



పెదలోచలి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తున్న ఏటీడబ్ల్యువో తిరుపాల్

జి.మాడుగుల: ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం బాధ్యత యాజమాన్యానిదేనని ఏటీడబ్ల్యువో ఎ.తిరుపాల్ తెలిపారు. పెదలోచలి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఆశ్రమంలో గల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆయన ఆరా తీశారు. ఆశ్రమ వసతి గృహ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు యాజమాన్యం గమనించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. విద్యార్థుల్లో ఎవ్వరైనా బుద్ధిమాంద్యంతో ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పాడేరు ఆస్పత్రిలో వైద్యం అందించాలని ఆయన సూచించారు. హెచ్ఎం, డిప్యూటీ వార్డెన్ పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం



చిన్నకాపు భార్య ఆదిలక్ష్మికి రూ.4లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగిలో శనివారం జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేశారు. బడదనాంపల్లికి చెందిన ఎర్రంశెట్టి చిన్నకాపు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద అయిన తన కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయానని ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుకు ఆమె వేడుకుంది. వారు విషయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి రూ.4లక్షల సీఎం రిలీఫ్ ఫండ్‌ను విడుదల చేశారు. చిన్నకాపు కుటుంబం టీడీపీ వర్గం అయినప్పటికీ జగనన్న ప్రభుత్వం పార్టీలకతీతంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన రాజవొమ్మంగికి చెందిన యువకుడు పాపాని వీరబాబుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కొండలింగంపర్తి గ్రామానికి చెందిన అమ్మాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం అందజేసేలా ఎమ్మెల్సీ అనంతబాబు కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. పార్టీలకతీతంగా, పారదర్శకంగా బాధితులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలిచి, అవసరమైన సాయాన్ని పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న డాక్టర్ నరసింగరావు, ఆలయ ధర్మకర్త సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు, భక్తులు

సాక్షి,పాడేరు: పట్టణంలోని ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో లక్ష్మి, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రతిష్టించారు.ఆలయ అర్చకుడు రామం ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిగాయి. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు, రమాదేవి, వర్తక సంఘం నేత ఉప్పల వెంకటరత్నం, వైదేహి దంపతులతో పాటు భక్తులంతా వెంకటేశ్వరస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్, ఉప సర్పంచ్ బూరెడ్డి రామానాయుడు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కొట్టగుల్లి రామారావు, దేశగిరి బాబూరావు, సుబ్రహ్మణ్యం, రమేష్‌నాయుడు, వాసు, బాలన్న తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఎడ్ల బండ్ల పోటీలు నేడు

దేవరాపల్లి: ఉమామహేశ్వరి దేవి తీర్థ, కల్యాణ మహోత్సవాలు ఆఖరి రోజు ఆదివారం దేవరాపల్లిలో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయి ఎడ్ల పోటీలను నిర్వహించి, విజేతలకు వరుసగా రూ.20 వేలు, రూ.18 వేలు, రూ.16 వేలు, రూ.14 వేలు, రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేలు చొప్పున బహుమతులను అందజేయనున్నట్లు ఎంపీపీ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నాసిరకం సరకులు విక్రయిస్తే చర్యలు



కిరాణా దుకాణంలో సామగ్రి తనిఖీ నిర్వహిస్తున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్

ముంచంగిపుట్టు: వ్యాపారులు నాసిరకం, కాలం చెల్లిన సరకులు విక్రయిస్తే సహించేది లేదని ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని దుకాణాలను ఆయన శనివారం తనిఖీలు నిర్వహించారు. ధరల పట్టికలను పరిశీలించారు.దుకాణాల్లో సరుకుల, వస్తువుల నాణ్యతను పరిశీలించారు. ఎఫ్ఎస్ఎస్ఐ మార్కు లేని వస్తువులను గుర్తించారు. ఆయా వస్తువులను విక్రయించొద్దని వ్యాపారులకు సూచించారు. మరోసారి తనిఖీ చేసినప్పుడు పరిస్థితి ఇలానే ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కొనుగోలుదారుడుకి నాణ్యమైన సరకులను ఎంఆర్‌పీ ధరకే విక్రయించాలని, ప్రతి వస్తువుకు బిల్లు తప్పకుండా ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఎటువంటి ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్కు లేని కల్తీ వస్తువులు అమ్మవద్దని, ప్రతి దుకాణంలోను ధరల పట్టిక ఉండాలని ఆదేశించారు. ప్రజా ఆరోగ్యానికి హానీ కలిగించే కల్తీ సరకులు విక్రయిస్తే దుకాణదారుడి లైసెన్స్ రద్దు చేయాలని హెచ్చరించారు. వర్తక సంఘాలతో ఈనెల 27న సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. కల్తీ వస్తువులు విక్రయిస్తున్న నాలుగు దుకాణాలపై త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ చిన్నాన్న, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై హెచ్ఎం శ్రద్ధ



ప్రకృతి వైద్యం పొందిన విద్యార్థులు (ఇన్‌సెట్) ప్రధానోపాధ్యాయుడు బాలాజీ

హుకుంపేట: మండల కేంద్రలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. విద్యార్థులకు ఎటువంటి చర్మ రోగాలు సోకకుండా ప్రకృతి వైద్యాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రకృతి వైద్య నిపుణుల సూచనల మేరకు వేప ఆకు, పసుపు చూర్ణాన్ని విద్యార్థుల శరీరానికి పట్టించి కొంతసేపు ఎండలో కూర్చోబెడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో రెండు, మూడు సార్లు తన సొంత నిధులతో విద్యార్థులకు ప్రకృతి వైద్యం అందిస్తున్నామని, దీంతో గజ్జి, తామర తదితర చర్మ వ్యాధులు రావని చెబుతున్నారు. విద్యార్థులను తన సొంత బిడ్డలా చూసుకుంటున్నామన్నారు. దీంతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత బాధ్యతను తీసుకొని జుట్టు బాగా పెరిగిన విద్యార్థులకు ప్రతి ఆదివారం క్షవరం చేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా శనివారం పాఠశాలలో విద్యార్థులకు ప్రకృతి వైద్యం అందించినట్టు చెప్పారు. పాఠశాల హెచ్ఎం బాలాజీ చేస్తున్న సేవలను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

జెన్‌కో సిబ్బందికి అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న జెన్‌కో సిబ్బంది

మోతుగూడెం: ఏపీ జెన్‌కో విద్యుత్ సౌధా విజయవాడ ఎండి చక్రధర్ బాబు, ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ పోలీస్ పనస రెడ్డి ఆదేశాల మేరకు చింతూరు మండలం మోతుగూడెం ఏపీ జెన్‌కో అతిథి గృహం వద్ద శనివారం గంజాయి అనర్థాలపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి జోలికి వెళ్లొద్దని, దీనివలన భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. గంజాయికి దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించి విధులకు వస్తే శిక్షార్హులన్నారు. సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజినీర్ బొడ్డు శ్రీధర్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ డీఈటీ వరప్రసాద్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ సూర్య మోహన్‌రావు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ వరప్రసాద్, చింతూరు సీఐ గజేంద్ర, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.